# నన్ను వెళ్ళనివ్వు

పర్వతనేని రూపకుమారి

ఏ సమీప సుందర తీర ప్రదేశంలోనో తన కనుల కరిగిన వెలిగే నక్షత్రమై కట్టెదుట దేదీప్యమానంగా దర్శనమివ్వబోతున్నంతలో మానవుడు హఠాత్తుగా మృత్యు పరిష్వంగంలో ఒదిగిపోవల్సి రావడం ఎంతటి భంగపాటో కదా!

నాన్నగార్కి ఇదివరలో ఒకసారి వచ్చిన గుండె జబ్బే మళ్ళీ తిరగబెట్టింది. తల్లిలేని నన్నూ, మా చెల్లిని కంటికి రెప్పలా అన్నీ తానే అయి పెంచారు మా నాన్న. టెలిగ్రాం అందుకొని వచ్చిన నేను ఆయనను మంచంలో చూడగానే ఉప్పెనలా వచ్చిన దుఃఖాన్ని ఆపుకొనే ప్రయత్నం చేయవల్సి వచ్చింది. నోట్లో దుమాలు కుక్కుకున్నాను ముఖం ప్రక్కకు తిప్పుకొని.

"బాబూ! వ్యవధి చాలా తక్కువ. నీతో కొన్ని విషయాలు చెప్పాలి" నాన్న ఆయాసపడుతున్నారు.

"ఆయాసం తగ్గాక చెప్పవచ్చు. విశ్రాంతి తీసుకోండి" అన్నాను.

'మనసులోమాట చెప్పేవరకూ తీరదీ ఆయాసం. చెప్పనివ్వు బాబూ!... మగపిల్లవాడు ప్రాజ్ఞుడవ్వడంతోటీ, ఆడపిల్ల వివాహిత అవడంతోటీ తండ్రి బాధ్యతనుండి విముక్తిడవుతాడు. ఏ విషయంలో నా బాధ్యత తీర్చుకున్నాను కాని మంజు.. అవివాహిత. దాని పెళ్ళి నేను నెరవేర్చకుండా మిగిల్చిన బాధ్యత. అది నీ మీద వదలి వెడుతున్నాను.

చూడు రాజూ! మంజుల ఎవరినో ప్రేమిస్తోంది. దాని యిష్టాన్ని కాదనకు. అలా అని బాధ్యతారహితుడవై నిమిత్తమాత్రంగా వ్యవహరించకు. దాన్ని...పసుపు బట్టల్లో చూడాలని ఉంది" ఆయన ఊపిరి ఆయన స్వాధీనంలో లేదు.

"ఇక మాట్లాడకండి నాన్నా! మిగతా వివరాలన్నీ మంజులను కనుక్కొని అతి త్వరలో మీరు మంజులను వివాహ వేదికమీద చూసేలా చేస్తాను."


నాన్న ఎండిన పెదవుపై అలలు అలలుగా మందహాసం విరిసింది.

నేను మంజులకోసం యిల్లంతా వెదికి గార్డెనులోకి వెళ్లాను. జాజి మల్లె ముచ్చటలాడుతున్న చోట ముద్ద మందారంలా కూర్చుని ఉంది మంజుల. ఆమె కన్నుల్లో అప్పుడే ఏదో స్నిగ్ధత చిందుతుంది. చూపుల్లో ఏవో మెరుపులు. పట్టుపువ్వులా ఉంది.

"ఏమే, మంజూ! చాలా పెద్దదానివైపోయావటగా! స్వంత వ్యవహారాలు వెలిగిస్తున్నావట!" అన్నాను నేను దగ్గరకు వెళ్ళి నవ్వుతూ.

"పోరా అన్నాయ్!" అంది మెల్లిగా. "ఎప్పుడు వచ్చావు? నే చూడనేలేదు."

"అవునులే ఇక మా రాకపోకలతో పనేముంది చెల్లాయిగార్కి. ఇంతకీ ఎవరా అదృష్టవంతుడు?"



"నేనే అదృష్టవంతురాలినని ఎందు కనుకోగూడదు?"

"అది అవతలపార్టీని విచారించాక. అతడెవరో చెప్తే నాన్న నీ పెళ్ళి చూడాలని ఆరాటపడుతున్నారు."

మంజుల చివ్వున లేచి లోపలకు వెళ్ళింది. నిముషంలో తిరిగివచ్చి చిరునామాగల కార్డు ఒకటి నా చేతికిచ్చింది. సిగ్గుగా పమిటచెంగు ఉంగరాలు చుడుతూ నిల్చుంది.

"అన్నయ్యా! హృదయాకాశంలో చంద్రోదయమయ్యింది. ఏ కారుమేఘాలు కమ్ముకోకుండా కాపాడే నీవు ఉన్నావు. ఇవన్నీ నా అదృష్టాలు కావా?" బలీయమైన విశ్వాసం ధ్వనించింది ఆమె స్వరాన.

నేను అడ్రసు చదివి నిర్విణ్ణుడనయ్యాను.

"సరే, వెళ్ళి నాన్నగార్ని జాగ్రత్తగా కనిపెట్టుకొని ఉండు." నా కంఠంలో తీవ్రత ధ్వనించినట్టుంది ఆశ్చర్యంగా నా వైపుచూసి వెళ్ళిపోయింది మంజుల.

* * *

నన్ను చూసి యిదివరకటిలా పరమానందపడిపోలేదు చంద్రం. మామూలుగా కుశలప్రశ్నలయ్యాయి.

చంద్రం నాకత్యంత ప్రియమైన మిత్రుడు. హైస్కూల్లో కలిసి చదువుకున్నాం మేం. నాకు టైఫాయిడ్ వచ్చినప్పుడు అహోరాత్రులూ మేల్కొని సేవచేశాడు. ప్రాణమివ్వగల మిత్రుడువాడు. ఎటువంటి గాఢమైన బద్ధమైన మైత్రియైనది కాని వాడిలో కొన్ని బలహీనతలు ఉన్నాయి. మొదట్లో వాణ్ణి సరిచెయ్యాలని శ్రమపడ్డాను. అది వ్యర్థమని తెలిశాక బాధే మిగిలింది నాకు.

'నీ బలహీనతను మన్నించి నిన్ను అమితంగా నే నొక్కడ్నే ప్రేమించగలనురా చంద్రం! ఎప్పటికీ వాడిపోనిది మనస్నేహ కుసుమమే. మన్మథ ప్రాచ్యపు పనులుచేసి ఆపదలో ఉన్నా నన్ను జ్ఞాపకం చేసుకో ప్రాణమైనా ఒడ్డి నిన్ను రక్షిస్తాను' అని వాగ్దానం చేస్తూ విడిపోయాను.

కానీ వాడు యిప్పుడు నా ఓర్మికి పరీక్షగా నా కడుపుట్టిన చెల్లెలి జీవితాన్నే బలి తీసుకో చూస్తున్నాడు. నా నరాలు బాధతో మెలికలు తిరుగుతున్నాయి. నా రక్తంలోని ప్రతి బిందువు వాడి చర్యను నిరసిస్తూ ఉద్రేకంతో విలవిలలాడిపోయింది. నా చెల్లెలి జీవితంలో ప్రవేశించడానికి అర్హుడుకాడు వాడు. వాణ్ణి తృణీకరిస్తూ మాట్లాడాలి యిప్పుడు.

"జబల్‌పూర్ విశేషాలు చెప్పరా!" అన్నాడు చంద్రం ఎటో చూస్తూ.

నాకు ముఖం చూపించడానికి సిగ్గుపడుతున్నాడని అనుమానం కలిగింది. తప్పదు అసలు విషయం కదపాలి.

"చంద్రం! లోకంలో స్త్రీ లందరివంటిదే నా చెల్లెలు కావచ్చు. వాళ్ళందరి విషయంలో ఏమీ అనలేకపోయినా, నా చెల్లెలి విషయంలో ఉన్న ప్రత్యేకమైన బాధ్యత నన్ను మాట్లాడిస్తున్నది. చెప్పు నీ స్నేహితుణ్ణి నేను. మనిద్దరి మధ్యా ఎంత చక్కటి స్నేహం ఏళ్ల పాటుకొని ఉందో జ్ఞాపకం చేసుకొని

చెప్పు. నీ బలహీనతకు నా చెల్లెలి జీవితాన్నికూడా అర్పణగా కోరేముందు ఏ మాత్రం సంకోచం లేకపోయిందా ? నా చెల్లెలు నీ చెల్లెలు కాదట్రా ?"

"రాజా. అంత తీవ్రంగా మాట్లాడకు. నీ చెల్లెలని నాకు తెలియదు మొదట తెలిసేసరికి మంజుల చాలా దూరం అవధులను దాటి వచ్చేసింది. నన్నెంతో విశ్వసించింది. ఆమె అంధ విశ్వాసం నాలో సంచలనం రేపింది. ఆమెకు ద్రోహం చెయ్యాలనే బుద్ధి నీ చెల్లెలని తెలియకమునుపే నశించింది. తెలిసాక, మా మధ్య దూరాన్ని పెంచితే ఆమె ప్రాణాలు నిలుపదన్న సత్యాన్ని కనుగొని అలా చెయ్యలేక పోతున్నాను." అన్నాడు చంద్రం దిగులుగా.

'మంజుల అవధులను దాటివచ్చిందా?అంటే?" భయాందోళనలు ఉప్పిరిగొన్నాయి నన్ను.

'ఆమె హృదయాన్ని జారవిడిచేసింది నా దోసిట్లో. అంతే శశిరేఖ సత్యవతి మొదలైన వాళ్ళు నా సంపత్తిని చూచి వ్యామోహితులయ్యారు. అందుకే వారిని ఏ ఆలోచనా లేకుండా తేలికగా వంచించానేమొ మంజుల సర్వాంగ సుందరి. కేవలం నా కోసమే నన్నే కోరుకుంది. నా హృదయం స్పందింప జేసింది. నా పశు వాంఛకు ఆమెను బలికోరలేని స్థితి తుకనయ్యాను."

నా తోడబుట్టిన చెల్లెలిని గురించి యీ విధంగా వాడితో మాటాడవలసి వచ్చినందుకు అవమానంతో కృంగిపోయాను.

"ఇప్పుడు ఎందుకువచ్చానో తెలుసా? మంజుల హస్తాన్ని అందిపుచ్చుకొనే అర్హత నీలో లేదని చెప్పడానికి. ఏది ఏమైనా సరే, ఆ పవిత్ర పూజా పుష్పాన్ని నీ పాపిస్ట హస్తాలలో పడకుండ ఉంచనివ్వను. ఉండు'

"రాజా నా బలహీనతలను మన్నిస్తావని ఒకప్పుడు వ్యాసం చేశావు ఆశీర్వాద మిలాను నీ చెల్లి ప్రాణాపాయ స్థితిలో ఉంది ఈ రెండింటి కారణంగా నైనా నీవు నాకా అర్హత కల్గిస్తావను కున్నాను. నీకింకా నమ్మకం అర్థమైనట్లు లేదు."

వాడి యిదివరలో ఎప్పుడూ అంతటి దైన్యావస్థలో చూచి ఉండలేదు నా కళ్లు చెమర్చాయి అయినా సానుభూతికి, ఆప్యాయతకు, బాధ్యతకు ఒకదానితో ఒకటి సంబంధం ఉండనక్కరలేదు.

"అర్థమయింది. నువ్వు నన్ను స్నేహధర్మంలో యిరికించి నా బాధ్యతనుండి నన్ను ప్రక్కకు నెట్టి చేయగల ననుకొంటున్నావు. స్నేహితుడికీ నా చెల్లెలిని కూడా దాని చేసేటి నీకు కట్టబెట్టాలా నచుకొంటు న్నావు చంద్రం ! నీవు నా చెల్లెలి వ్యక్తిత్వపు ఔన్నత్య ప్రభావంలో మారిపోయినట్లు నన్ను భ్రమింపజేయ జూస్తున్నావు బాహా శశిరేఖ ఆత్మ హత్యకు నీవే కారణభూతుడవని చెప్పలేదా? సత్యవతి యవ్వనాన్ని హరించిన నిన్ను యిలాగే శ్రీరంగ నీతులు వల్లించావు. కానీ ఆ పైన నువ్వాగింది ఎక్కడ ? రాణీ...వాణీ ..యిలా ఎందరో... సరే, నీపట్ల ఆప్యాయత కేవలం యితరులేమి దలచక నిన్ను నిన్నుగా గౌరవించగల విశాల దృక్పథం నాకు ఏంత మాత్రాన నిన్ను నమ్మి తీరాలని ఎక్కడా లేదు." ఆగి వివర్ణమైన చంద్రం ముఖంలోకి చూచి కొద్దిగా చలించాను.

"చంద్రం! మన మిత్రత్వానికి కానుకగా నా చెల్లెలి బ్రతుకు బండలు చెయ్యాలని కోరుకొనకురా నువ్వు నాకు ఆర్థికంగాకూడా ఎంతో సహాయం చేశావు. నా ప్రాణదాతవు. అందుకు బుణ విముక్తిగా నా ప్రాణమైనా కోరు తీసిస్తాను."

చంద్రం శ్వాసలో బరువు పెరిగింది.

"మంజూ నాది కాకుండా పోవడం నాకు వజ్రాఘాతమే అయినా నా పాపాలకు ప్రాయశ్చిత్తంగా నేను సహించి పోవడానికి సిద్ధంగా వున్నాను, కాని మంజుల ఏమవుతుందో ? ఆ దారుణాన్నిగని నీవైనా నిలువగలవా? మరోసారి ఆలోచించు రాజా.'

నాకు చిరాకేసింది 'ఏం? అంత బాధ పడుతున్నావా ఆవిడ గురించి? మంజూ మీదే నీవు కోరితే నీ గత చరిత్ర గురించి యీనాటి వరకూ ఆమెకు ఎందుకు చెప్పలేకపోయావు?'

చంద్రం గిరుక తిరిగి చూచ ఊరు చూశాడు నా వైపు.

"విశాల దృక్పథం, ధర్మ పరాయణత అన్నీ

---

"మా అవిడ పెద్దకుటుంబంలోనించి వచ్చిందని"

"లో నించి రాపటమేగాడు కుటుంబాన్నే వెంట తెచ్చింది."

---

నీ ఎరం చేసుకొంటూ నీ ఎక్షంగా మాట్లాడుతూ నన్నుప్రశ్న ఎలా వెయ్యగలిగావు? వితియడికి ధర్మాన్నాలపట్ల లక్ష్యం ఉంటుందా? ఎంత ధ్వనించింది వాడి మాటల్లో.

నేను బిత్తరపోయాను. 'చంద్రం ! నా మాటలు నిన్ను బాధ పెడుతున్నాయిరా నువ్వు బాధపడితే నేను చూడలేను. అయినా తప్పదు. మా చెల్లెలి నాట నుంచి నీ మర్చిపోమంటు. ఎక్కడికైనా వెళ్ళిపో! నీ చెడుగులగురించి నా నోటిద్వారా చెప్పే దారుణమైన పరిస్థితి నాకు కల్గించకు."

'రాజా! వాడు గట్టిగా అరిచాడు. 'ఇదివరలో ఏ మాత్రం సంకోచించకుండా నమ్మించి కొందరి గొంతులు కోశాను. ఈనాడు నా మంజూకు ద్రోహం చెయ్యాలనే ఉద్దేశమే నాకు లేదు. మంజుల నీకు రక్తసంబంధీకురాలైన చెల్లెలు మాత్రమే ! నాకు మంజూ ప్రియురాలు. నా అణువణువునా నిండి భాసించే వెలుగుకిరణం. నా సర్వస్వం. నా మంజూ కోసం నా తనువంతా కలగా కరిగిపోయి పునీతుడినై పునర్జన్మనెత్తాను. ఆ మెత్తటి మనసు పవిత్రమైన హృది పరిస్థితుల ప్రభావం తొచ్చుకోకుండా నేను మారి ఆమెను వీడగా మాత్రం మిగిలిపోయాను ఇవన్నీ చెప్పి నిన్ను నమ్మించి ఒప్పించాలని నా ప్రయత్నంకాదు నన్ను అపార్థం చేసుకుంటున్నావు. నువ్వు చేయించలేవాని నా చేత. మూర్ఖుడెప్పుడూ మంచిని ప్రబోధించే వారిమాట వినడుకదురా!" వాడికళ్ళు నీళ్ళతో నిండిపోయాయి.

"సరే, వస్తా! ఏ స్త్రీకూడా తెలిసితెలిసీ ఒక పతితుడిని చేపట్టడానికి అంగీకరించదని గుర్తించు" అంటూ లేచి వచ్చేశాను.

* * *

వేడివేడికాఫీ నాముందు ఉంది పొగలు గక్కుతూ. వంచిన వసంలా విరబూయవలసిన నా చెల్లెలు భావి నా విశ్వాసంమీద ఆధారపడి ఉంది. నా చెల్లి శ్వాస ఉత్కంఠను నింపుకొని కద్దిస్తోంది నాకు దగ్గరలో.

"మంజూ ! చంద్రం స్త్రీ లోలుడు. వ్యభిచారి. శశిరేఖ అనేఅమ్మాయి వీడి కారణంగా ఆత్మహత్య చేసుకొంది. భంగపడి నందుకు ఖేదపడకు. మీ వివాహం జరగదు. జరగనివ్వను."

మంజుల నిలువెల్లా ఆకులా అల్లల్లాడిపోయింది. పెదవులు బిగబట్టి దుఃఖాన్ని ఆపుకొంటూ "ఎవరు చెప్పారు ?" అంది.

"ఎవరూ చెప్పనక్కరలేదు. వాడు నా స్నేహితుడు. వైజాక్‌లో కలిసి చదివాము. నాకే అన్నీ తెలుసు." ఇక అక్కడవుండలేక లేచి వచ్చేశాను.

నాన్నగారు రాత్రంతా హాయిగా నిద్రపోయి నట్లున్నారు. తెల్లవారి ఆయన చాలా ప్రశాంతంగా కనుపిస్తున్నారు. ఆయనకీవిషయాలన్నీ తెలియజేసి క్షోభపెట్టనవసరం లేకుండానే చెల్లెలి పెళ్ళి మరొక బుద్ధిమంతుడితో జరిపించే విషయిగురించి ఆలోచిస్తూండగానే నాన్నగారు నన్ను దగ్గరకు పిలిచారు.

"అతని దగ్గరకు వెళ్ళావా ?" అని అడిగారు.

తికమక పడుతూ "లేదు." అనేశాను.

"లేదా ? ఏం ? నువ్వెళ్ళలేదూ." నాన్నగారి స్వరంలో ఉద్రిక్తత గమనించి ఏంఅనాలో తోచక అహా...ఆ..వెళ్ళాను " అన్నాను.

'లేదా ? ఊళ్లో లేదా ?"

"ఉ..ఉన్నాడు. బజారుకు వెళ్ళాడు "

'బజారునుంచి రాకుండా ఎప్పటికీ అక్కడే ఉండిపోతాడా ? నాన్నేవు ఎదురు చూడలేక పోయావా ?" నాన్న స్వరంలో తీవ్రత, కళ్ళల్లో కోపం నింపుకొంటున్నాయి.

"చూశాను" అన్నాను చటుక్కున.

"వచ్చాడా ?

"వచ్చాడు."

"మరి ?"

"నాన్నా మరొక మాంచి సంబంధం చూచి మంజుల పెళ్ళి త్వరలో జరిపించేస్తాను."

'ఏం? అతడు మంచివాడు కాడా ?"

"ఒకరకంగా మంచివాడే కావచ్చు. వైజాక్‌లో ఉండగా నాకు టైఫాయిడ్ వచ్చినప్పుడు రాత్రింబవళ్ళు సేవచేశాడే - వాడే వీడు. పేరు చంద్రం. కాని మన మంజూను చేసుకొనడానికి అర్హుడు కాడు.

"రాజా !" నాన్న మంచంలో నుండి ఆగ్రహంతో లేచారు. మన మంజూ తన హృదిని కానుకగా అతనికి సమర్పించినప్పుడే అర్హుడయ్యాడు. నీకెందుకో యిష్టంలేదు. దేనికో యీర్ష్యపడుతున్నావు."

"నాన్నా!"

"నువ్వింకేం మాట్లాడకు. నాప్పుడున్నప్పుడే గ్రహించాను. నీలో ఏదో దుఃఖం ఉన్నదని. నా తల్లి ఎంత బాధపడుతున్నదో! మంజూ! మంజూ!" గట్టిగా అరిచి అయాసంతో బాధపడ సాగారు.

మంజుల వచ్చింది. పత్తికాయల్లా ఉబ్బిఉన్న కళ్ళను దాచుకోడానికి ప్రయత్నిస్తూ నాన్న ఒడిలో కూర్చుంది.

"తల్లీ! మంచినీళ్ల..." అన్నారు నాన్న ఆయాసపడుతూ.

మంజుల మంచినీళ్లు త్రాగించి నాన్న గుండెమీద చేత్తో రాస్తూ కూర్చుంది.

"చంద్రాన్ని నువ్వెళ్ళి తీసుకురామ్మా! నీ పెళ్ళి నేనే జరిపిస్తాను." నాన్న అతిప్రయాసతో రొప్పుతూ మాట్లాడుతున్నారు. 'తల్లీ! మీ అమ్మ నీ పెళ్ళి నా చేతుల మీదుగా జరిపించమన్నది. ఆ మాట నెర వేర్చకుండా వెళ్ళిపోనమ్మా నేను."

"నాన్నా! వద్దు నాన్నా! ఆ ఆలోచనే వద్దు! నాకు పెళ్ళే వద్దు." మంజుల దిగ్గున లేచి ఏడుస్తూ వెళ్ళిపోయింది.

"మంజూ! మంజూ" అని పిలుస్తూ నాన్న మంచంలోనుంచి లేవబోయి పడిపోతూంటే నేను పట్టుకున్నాను.

"మూర్ఖుడా! మంజుల మనసు ఎలా విరిచేశావో చూడు. ఆ చంద్రాన్ని తప్పితే తను అసలు పెళ్ళే చేసుకోదు."

"మీరలా మాట్లాడకండి నాన్నా! చెల్లెలి సుఖం కోసమే అతనితో వివాహం వద్దంటున్నాను. చంద్రం స్త్రీలోలుడు. వ్యభిచారి"

"నోర్ముయ్! నా కింకేం చెప్పకు. నీ ప్రాణం కాపాడిన మిత్రుడని, మంచివాడని నువ్వేచెప్పావు రాజా! మంచికి, సుఖానికి నిర్వచనం చెప్పగల శక్తి.కాచివడపోసిన అనుభవంమాత్రమేయిస్తుంది. ఒక్కసారి అతణ్ణి నన్ను చూడనీ! మంచో, చెడో తేల్చుకోనీ! వెళ్లు! వెళ్ళి చంద్రాన్ని తీసుకురా! మంజుల జీవితంలో వివాహవేదిక ఎక్కకుండా చెయ్యకు." నాన్న చెబుతూ చెబుతూనే నొప్పివచ్చి మూలుగుతూ గుండె పట్టుకున్నారు.

ఏమిటీ మనిషి దౌర్జన్యం! చూస్తూ, చూస్తూ ఒక పతితుడికి తన కూతురిని ధారపోసే యీ త్యాగమో, తెగింపో ఎవరిని ఉద్ధరిస్తుంది? మృత్యు ప్రాంగణంలో అడుగిడిన మనిషి కల్లోల మనస్కు డవ్వటమంటే యిదేనేమో.

నేను లోపలకువెళ్ళి మంజులను పిలిచాను. "చావుబ్రతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న ఆ మనిషి దగ్గర ఏమిటా మాటలు, ఏడుపు! నీ నిర్ణయమేదో శాశ్వతమైనట్లు ఆయన దగ్గర ఆ మాట చెప్పి నొప్పించాలా?" చిరాకుపడ్డాను.

"అన్నయ్యా!" మంజుల వాచిన కనురెప్పల నెత్తింది. 'మరొకరి స్థితిని గుర్తించే స్థితిలో లేనన్నయ్యా మొదలు నరికిన వృక్షము చంద మయ్యింది నా స్థితి. క్షమించు అన్నయ్యా"


నేను తగ్గాను. 'మంజులా! ఇలా చూడమ్మా' నువ్వు ప్రొద్దుట కట్టుకున్న వాయిలుచీర విడిచేసి ఆ మంచం క్రిందకుత్రోసి యీ బెర్లిన్‌చీర కట్టు కున్నావు. చంద్రంకూడా స్త్రీల నావిధంగానే మారు స్తాడు. అలాటినీచస్వభావుని వివాహమాడగలవా?"

"వద్దుఅన్నయ్యా వద్దు. ఆ ప్రస్తావనే లేవద్దు"

"మరి విచారించకు. మంచి యోగ్యుణ్ణి వెదికి నీ వివాహం జరిపిస్తాను."

"హు! మనసు తారవిడిచిననాడే మనువుఅయి పోయింది. ఈ కట్టెకు మరో వివాహం జరిపించి వంచనకు, అవినీతికి పాల్పడకు అన్నయ్యా!" త్వరత్వరగా వెళ్ళిపోయింది మంజుల.

"మంజూ!" నాకు దగ్గరలో నాన్నగారి అరుపు వినిపించి తిరిగి చూశాను. నాన్న గుమ్మంలో స్పృహ లేకుండా పడివున్నారు. మా సంభాషణ విన్నారన్న మాట. మంజూ సాయంతో ఆయనను మంచం మీదకు చేర్చి ప్రక్కింటికివెళ్ళి డాక్టరుకు ఫోను




చేశాను డాక్టరువచ్చి నాన్నను పరీక్షించి వెడుతూ నాకేదో చెప్పాలని తనతో బయటకు తీసుకువెళ్ళారు.

"చూడండి ఆ మనిషి దేనికోసమో ఆరాట పడుతున్నారు. ఆయన కోరికేదైనా వెంటనేతీర్చాలి. ఏ మాత్రం ఆవేశపడకూడదాయన జాగ్రత్త" అంటూ హెచ్చరించి వెళ్ళారు.

నాన్న స్పృహలోకి వస్తున్నారు. "బాబూ చంద్రం వచ్చావా మంజూ ఇడుగో నీ చంద్రం మీరిద్దరూ పారిపోండి. నా పుత్రరత్నం మీ పీకలు కోసేస్తాడు. బాబూ రాజా దాన్ని సంతోషంగా వుండనివ్వు." అర్థంపర్థంలేని కలవరింతలు మని షిని క్షీణదశకు లాక్కెడుతున్నాయి. డాక్టరుచెప్పిన మాటలు జ్ఞాపకంవచ్చాయి. మంజులను నాన్నవద్ద వుంచి చంద్రంకోసం వెళ్ళాను.

• • •

"చంద్రం! వచ్చావా మంజూ - నువ్వుకూడా యిటురాతల్లీ!" చంద్రంరాక నాన్నగారిని పూర్తి స్పృహలోకి రప్పించింది.

"చూడు చంద్రం! నీమీద కొన్ని ఆరోపణలు ఉన్నాయి. అయినా నీ గతచరిత్రతో మాకెటువంటి సంబంధంలేదు. ఈ మా మంజుల నీది. తన యిష్టాన్ని మేము కాదనేది లేదు. నువ్వు స్నేహం కోసం ప్రాణమివ్వగల సహృదయుడవట. ఆ హృదయంలోనే స్నేహంవంటి ప్రేమకోసం నీ స్నేహితుడి చెల్లెలిని దాచుకో నాయనా! నీలో మానవత్వం ఉన్నదని అదే మంజులకు చల్లని నీడయై ఆశ్రయ మిస్తుందిగాని చీకటియై కబళించ దని విశ్వసిస్తున్నాను. మంజూకెన్నడూ యికమీదట ద్రోహం చెయ్యనని వాగ్దానం చెయ్యి. వీళ్ళ స్వభావ సహజమైన వాత్సల్యమయమైన చాంచ ల్యానికి గురయి నన్ను వాగ్దానం చెయ్యమని కోరు తున్నాను."

నాన్నగారు తన చేతిని ముందుకు చాచారు. వంచిన తల ఎత్తలేదు చంద్రం. తనలో తను ఏదో మధనపడుతున్నట్లు కనిపించాడు. మరు క్షణంలో అతడి కళ్ళనుండి రాలిన రెండే రెండు అశ్రువులు జారి నాన్నగారి హస్తంలో పడ్డాయి.

నాన్న కళ్ళు పెద్దవిచేసి వాటిని సంతృప్తిగా తిలకించారు. 'చాలు చంద్రం! చాలు. తిరుగులేని వాగ్దానాన్ని బరువైన రెండే రెండు వేడి కన్నీటి చుక్కలు యివ్వగలవు"

నాన్న మంజుల హస్తాన్ని అందుకొని చంద్రం

చేతిలో ఉంచారు వారిద్దరి హస్తద్వయాన్ని తన గుండెమీదకు చేర్చుకున్నారు. ఏమి చేస్తున్నారు నాన్న ఉన్మాదవస్థలో, నాకు మతిపోతోంది యివతల.

"రాజా కళ్ళల్లో చూడండి. ఇప్పటికి అనంగీకారమే! వాడు మీ పెళ్ళి జరిపించడు. మంజూ! చంద్రం ఇదిగో మీ వివాహం అయిపోయింది వెళ్ళిపోండి. పెళ్ళి ఏ రిజిష్టరు ఆఫీసులోనో సంతకాలు చేసి మీ యీ బంధం చట్ట సమ్మతం చేసుకోండి. మీకు నా ఆశీస్సులు. కళ్ళల్లో ఆనంద బాష్పాలు నిండాయి. కలిపిన ఆ యిద్దరి చేతుల్ని ముద్దుకొని వదిలేశారు మెల్లిగా, ప్రశాంతంగా నిద్రావస్థలోకి జారుకోసాగారు. మేం ముగ్గురం యివతలకు వచ్చేశాం "చూడండి. మీరిద్దరూ యీ సంఘటన మర్చిపోండి. ఆయనది ఉన్మాదవస్థ, చంద్రం! నీకు కృతజ్ఞుడివిరా! పిలవగానే వచ్చి నాన్నగార్కి వ్యవస్థ కల్గించావు" అన్నాను.

చంద్రం వచ్చినప్పటినుండీ చెదరని గంభీర ముద్రతో ఉన్నాడు. అలాగే మౌనంగా ముందుకు సాగిపోయాడు. నా చెల్లెలు నిర్వికార సమాధిగా ఉన్నట్లుంది. ముందు వీళ్ళిద్దర్నీ దూరంచెయ్యాలి తర్వాత నా చెల్లెలిని నాతో జబల్‌పూర్ తీసుకువెళ్ళి ఆమె మనస్సు మెల్లగా మార్చగలనని నమ్మకముంది.

• • •

నాలుగయిదురోజులుగా నాన్నగారి ఆరోగ్యంలో అనుకోనంత మంచి మార్పులు కలిగాయి. నాకు చాలా ఆనందంగా ఉంది.

"పిచ్చివాడా! సుఖమనేది మనసుకు సంబంధించిన విషయంరా ఆ మనస్సును అణచేసి సుఖమంటే ఏదో కళ్ళకు అనే వస్తువనుకొని భ్రమించి జీవితంలో ఎండమావులు సృష్టించుకోకు రాజా ఇప్పుడు మంజూ తల్లి చూడు. ఎంత నిర్మలంగా దేవతలా ఉందో తన క్షమాగుణంతో చేరదీసి పతితుడిని పునీతుణ్ణి గావించిందోయి. అందుకే ఆ దివ్యత్వ శోభ!" అన్నారు నాన్న ఆనందపడిపోతూ.

'అవునవును." అన్నాను నవ్వి, లోలోపల యిష్టంలేకున్నా పైకి.

ఇవతలకి వచ్చేసరికి హాలుమధ్య తన సూటుకేసుతో నిల్చుని ఉంది మంజుల.

"ఎక్కడికి?" అన్నాను ఆందోళనగా.

"ఆయన వద్దకు."

"ఎవరాయన?"

"నా భర్త."

నేను కడు విస్మయంగా చూశాను.

"నాన్న ఆశీస్సుల మధ్య నా చేతిని ఆయన చేతిలో ఉంచినప్పుడే మా వివాహ కార్యక్రమానికి సంబంధించిన బాహ్యక్రియకూడా జరిగిపోయింది. పిచ్చివాడైనా, దుర్మార్గుడైనా స్త్రీకి భర్తతోడిదే లోకం. ఆయనపాపంలో నేనూ భాగంపంచుకోవల్సి ఉంది. అదే నా భాగ్యం. వెళ్ళి నా భాగ్యాన్ని నన్ను పరీక్షించుకోనీ!'

మంజుల మాటలకు నేను కలవరపడుతూ చూశాను.

"మంజూ నువ్వు వెళ్ళడానికి వీలులేదు. వాడి పతనాన్ని నేను కళ్ళార చూశాను. నీలాంటి స్త్రీ కళేబరం ఆర్తనాదం యింకా నా చెవుల్లో గింగురుమంటున్నది. ఆ మలిన చరిత్రుడితో తులసీదళం వంటి నిన్ను ఊహించలేను. వాడు యిప్పుడు ఎంతో మారాడని మీరంతా విశ్వసిస్తున్నా గత చరిత్ర మాయని మచ్చగా మిగిలే ఉంటుంది. వాడి పాపంలో భాగం పంచుకోక తప్పని పరిస్థితులేం యిప్పటివరకూ రాలేదు. నువ్వు వెర్రిమొర్రిగా ఆలోచించకు మంజూ!" ఉద్వేగంతో మండిపడుతూ అరిచాను. "నిన్ను కాపాడడం నా బాధ్యత." అన్నాను చివరికి గద్గదంగా.

మంజుల హేళనగా నవ్వింది. నీకేం తెలుసన్నట్లు పెదవి విరచింది.


"అన్నయ్యా బాధ్యత అంటూ ఊరికే హైరానా పడిపోకు. నా వ్యక్తిత్వానికి గుర్తింపు అభీష్టానికి మన్నన యివ్వక నీ 'బాధ్యత' నాకాళ్ళకు సంకెళ్లు వేస్తున్నది. తెలీని కావ్యభాషలో ఒట్టిపట్టిన సిద్ధాంతాలు నీవి. హృదయగతం కానంత వరకూ నీ 'బాధ్యతా నిర్వహణ' వల్ల ఒనగూడే ప్రయోజనమేమీ లేకపోగా యిబ్బందులకు గురిఅవుతున్నాం మేము హృదయస్పందనలకు అర్థం ఒకరుచెబితే తెలిసేవి కావన్నయ్యా! నన్ను వెళ్ళనివ్వు నా ధామానికి. నరకమైనా నాకు స్థానమున్న చోటే నాకు స్వర్గధామం"

'వద్దు. నువ్వెళ్ళడానికి వీల్లేదు. మనం లోకంలో హేళన పాలవుతాంచెల్లీ! పిచ్చిగాఅరుస్తూ ఆమె మార్గానికి అడ్డునిలిచాను.

'నదికన్య సాగరునిచేరే ప్రయత్నాన్ని ఏ అడవి దుబ్బులు ఆపలేవన్నా మారిస్తాయి. ముళ్ళకంచెలు లోకుల అవహేళనలకు నా పవిత్ర నిర్ణయాన్ని మార్చేశక్తిలేదు. నాన్న అప్పగిస్తే నేనా బాధ్యత, బరువు నీ నెత్తిన పడింది. కాని ఆయనే నా స్వామిని పూజార్హంచేసి నాకప్పగించేసి తన బాధ్యత నెరవేర్చుకోగలిగిన తర్వాత యిక నీకు మిగిల్చిందేమీలేదు ఆవిధంగా నీకు నన్నాపే అధికారంలేదు చెల్లెలికాపురాన్ని కూలదోయప్రయత్నించడం సోదర న్యాయం కాదు. మరిప్పుడు ధర్మచ్యుతుడవు కాకుండా నిన్ను నువ్వు కట్టుదిట్టం చేసుకోవడమే నావిషయంలో నీకు మిగిలినబాధ్యత అందుకే నన్ను వెళ్ళనివ్వు." "నన్ను వెళ్ళనివ్వు" నాకళ్ళల్లోకి చూస్తూ మరోసారి గట్టిగా అరిచింది మంజుల.

నా కర్ణపుటాలను ఛేదించుకొని అంతరాంతరాలలోకి ప్రవేశించిందామాట. తెలీని గొప్ప సత్యమేదో నా హృదయానికి అందుతూండగానే మంజుల కనుమరుగయింది.

★



మోటారు కార్లు, స్కూటర్లు, జీపులు మున్నగువాటి దొంగ అమ్మకం దేశ వ్యాపితంగా సాగుతున్నది. దీనిపై కేంద్ర గూఢచారిశాఖ దర్యాప్తులో ఇద్దరుపార్లమెంటుసభ్యులు ఒకబ్రిగిడియర్ సైతం పట్టుబడ్డారు. ఈ దొంగ అమ్మకం సాగిస్తున్నవారిలో పార్లమెంటు సభ్యులు, పౌర సైనిక అధికార్లు ఒక ఆనరరీ మేజిస్ట్రేట్, ఢిల్లీ, బొంబాయి, కలకత్తాలోని బడా వ్యాపారులూ వున్నారట!

• • •

వంట గదిలో ఎక్కువ సమయం వృధా కాకుండా చూడడం ఎలా? అన్నఅంశంపై పూనాలో 444 మంది గృహిణిలు ఒక ప్రశ్నోత్తరావళిని పూరించారు. వీరిలో ఎక్కువ భాగం వంటగదిలో చపాతీలు, కూరలు తయారు చేయడానికి ఒక ఆటోమాటిక్ యంత్రం వుండడం అవసరమని సూచించారట! అలాగే ఇండ్లలో కసవు ఊడ్చడానికి సైతం వాటంతట అవే ఊడ్చే ఆటోమాటిక్ చీపుర్లను కనుగొనమనికూడా సూచన చేశారట!

—

• • •

గుజరాత్‌లో చాలామంది ఘరానా ప్రముఖులు క్రాస్‌వర్డ్స్ పజిల్స్ పేరుతో దొంగ డబ్బును చలామణిలో పెడుతున్నారట. దానిలో డాక్టర్లూ, సినిమామేనేజర్లు, బడా వ్యాపారస్థులూ వున్నారట. అహమ్మదాబాద్, సూరత్ బరోడా, బల్సార్, డామన్, అటూ, ఇండోర్‌లను స్థావరాలుగా చేసుకొని ఈ ప్రముఖులు దొంగడబ్బును యధేచ్ఛగా చలామణిలో పెడుతున్నారట! గుజరాత్ ఆదాయంపన్నుశాఖ ఎన్‌ఫోర్సుమెంటు డిపార్టుమెంటువారు జరిపిన దాడుల్లో ఈ విషయం బయటపడింది.